W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

19-11-2025





# బీసీ రిజర్వేషన్లు భిక్ష కాదు

- 42% రిజర్వేషన్లు చట్టబద్ధంగా కావాలి
- పార్టీలో కుట్రతోనే తుమ్మలను దూరం చేశారు!
- రైతు సమస్యలపై కాంగ్రెస్ సర్కారుపై ధ్వజం
- సామాజిక తెలంగాణ లక్ష్యం.
- ఎర్రజెండా పార్టీలతో కలిసి జాగృతి పోరాటం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత



వివరాలకు మెయిన్‌లో



04

## భగ్గుమన్న నిరసన

పత్తి రైతులకు కనీస మద్దతు ధర దక్కడం లేదని ఆరోపిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై నిరసన వ్యక్తం చేస్తూ ఖమ్మం జిల్లాలో భారత్ రాష్ట్ర సమితి పార్టీ మంగళవారం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టింది.



04

## భూవివాదంపై సంచలనం!

మధిర నియోజకవర్గ కేంద్రంలో గత రెండేళ్లుగా నలుగుతున్న సంచలనాత్మక భూవివాదంపై ఎట్టకేలకు మధిర టౌన్ పోలీసులు విచారణ చేపట్టి కేసు నమోదు చేశారు. రిటైర్డ్ ఎంఈఓ అనుమోలు భాస్కరరావు ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు మేరకు పట్టణానికి చెందిన చెరుకూరి నాగార్జునపై కేసు నమోదైనట్లు టౌన్ సిఐ రమేష్ తెలిపారు. వివరాల్లోకి వెళితే, మధిర మున్సిపాలిటీ పరిధిలోని మధిర - విజయవాడ రోడ్డులో గల సర్వే నెంబర్ 221లో 254.8 చదరపు గజాల స్థలాన్ని తాను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నానని అనుమోలు భాస్కరరావు పేర్కొన్నారు.



06

08

## జర్నలిస్టు సాంబశివరావు మృతికి సంతాపం

విలేకరిగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టు ముక్తి సాంబశివ రావు ( 40) గుండెపోటుతో సోమవారం రాత్రి మృతి చెందా రు. ఆయన స్వగృహంలో ఉంచిన భౌతిక కాయాన్ని వివిధ పార్టీల నాయకులు, టీడబ్ల్యూజేఎఫ్ నేతలు సందర్శించారు. సాంబశివ రావు మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన మీసేవ ద్వారా దాదాపుగా ఉచిత సర్వీస్ అందిస్తూ అందరి తలలో నాలుకలా ఉండే సాంబశివరావు ఆకస్మికంగా మృతి చెందటం స్థానికులను కలచివేసింది.

### త్వరలో భద్రాద్రి కొత్తగూడెంకు

# సీఎం రేవంత్



## సీఎం రేవంత్ రెడ్డికి తుమ్మల ఆహ్వానం

| డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు | కొత్తగూడెం మైనింగ్ వర్సిటీ ప్రారంభోత్సవానికి రంగం సిద్ధం |
|---|---|

### పకడ్బందీ ఏర్పాట్లకు మంత్రి తుమ్మల ఆదేశాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ప్రారంభోత్స వానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారి కంగా ఆహ్వానించారు. మంగళవారం ముఖ్యమంత్రిని కలిసిన మంత్రి తుమ్మల, విశ్వవిద్యాలయం ప్రారంభోత్స వానికి రావలసిందిగా అభ్యర్థిం చారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, జిల్లా పర్యటనకు ఖచ్చితంగా వస్తానని పేర్కొన్నారు.

ఖమ్మం, మహా



### ఏర్పాట్లకు మంత్రి తుమ్మల ఆదేశాలు

సీఎం పర్యటన ఖరారైన వెంటనే, మంత్రి తుమ్మల అప్రమత్తమై, విద్యా శాఖ సెక్రటరీ శ్రీధర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు , సంబంధిత శాఖలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమ వేదిక, స్టేజ్, లేఅవుట్ పనులను తక్షణమే ప్రారంభించాలని ఆదేశిం చారు. రోడ్డు, తాగునీటి వసతులు, పార్కింగ్, రాకపోకలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రత విషయంలో లోపాలు లేకుండా చూసేందుకు పోలీస్ శాఖతో సమన్వయంతో పని చేయాలన్నారు.

### డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు

మంత్రి తుమ్మల ఆహ్వానం మేరకు సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ, డిసెంబర్ 1 నుండి 8 వరకు ఏ తేదీనైనా కార్యక్రమాన్ని చేపట్టవచ్చని సూచించారు. అనుకూలమైన రోజును నిర్ణయించుకుని తెలియజేస్తానని చెప్పడంతో, ముఖ్యమంత్రి పర్యటన ఖరారైంది.

04

# పత్తి మార్కెట్‌లో భగ్గుమన్న నిరసన

## మద్దతు ధర కోసం బిఆర్ఎస్ నేతల పోరాటం!

మద్దతు ధర కోసం బిఆర్ఎస్ నేతల పోరాటం!

- మద్దతు ధర కోసం బిఆర్ఎస్ నేతల పోరాటం!
- షరతులతో ధర లేక ఇబ్బంది పడుతున్న రైతులు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై బి ఆర్ ఎస్ నేతలు తాతా మధుసూదన్, వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ ఫైర్
- స్పందించకుంటే పోరాటం ఉద్ధృతం చేస్తామని హెచ్చరిక








**ఖమ్మం,మహా:** పత్తి రైతులకు కనీస మద్దతు ధర దక్కడం లేదని ఆరోపిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై నిరసన వ్యక్తం చేస్తూ ఖమ్మం జిల్లాలో భారత్ రాష్ట్ర సమితి పార్టీ మంగళవారం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టింది. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఈ ఆందోళనలో భాగంగా, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, బానోతు చంద్రావతి సహా పలువురు ముఖ్య నాయకులు ఖమ్మం పత్తి మార్కెట్ వద్ద ధర్నాకు దిగారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న నేతలు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని పత్తికి రూ. 8,000 మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. నిరసన సందర్భంగా బి ఆర్ ఎస్ నేతలు రైతు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెడుతున్న షరతుల కారణంగా పత్తికి మద్దతు ధర దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు తమ బాధను నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో కేటీఆర్, హరీష్ రావు మార్గదర్శనంలో రైతుల సమస్యలను, డిమాండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని రైతులకు ధైర్యం చెప్పారు. తాత మధుసూదన్ మాట్లాడుతూ కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టామని తెలిపారు. అకాల వర్షాలు, విపరీతమైన పెట్టుబడులు కారణంగా దిగుబడి తగ్గిందని, పండిన పంటను మార్కెట్‌కు తెచ్చి అమ్ముకోవాలంటే ఇక్కడ కనీస మద్దతు ధర లేదని ఆవేదన వ్యక్తం చేశారు. "రైతులను పలకరిస్తే కంట నీరు పెట్టుకుంటున్నారు. ఒక రైతు తమ ఊరిలో రూ. 7 వేలు వస్తుంటే ఖమ్మం వస్తే రూ. 8 వేలు వస్తుందని అనుకుంటే, ఇక్కడ రూ. 6 వేలే ఇస్తున్నారని వాపోతున్నాడు," అని ఆయన రైతుల కష్టాలను వివరించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే స్పందించి రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులు యాప్‌లో నమోదు చేసుకోవాలని మార్కెట్ అధికారులు చెప్పడం విడ్డూరమని, ఈ విధానంపై రైతులకు ఎటువంటి అవగాహన కల్పించలేదని అన్నారు. కేసీఆర్ ఉన్న సమయంలో పండిన ప్రతి గింజను కొనుగోలు చేశారని గుర్తు చేశారు. రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, అందుకే కేటీఆర్ పిలుపు మేరకు పత్తి మార్కెట్‌లలో ఆందోళన చేశామని తెలిపారు. ఇప్పుడు సీసీఐ కొనుగోలు ఆపేసిందని, మార్కెట్ ద్వారా కొనుగోలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. "రైతులకు రూ. 8 వేల మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. పండిన మొత్తం పంటను కొనుగోలు చేసే వరకు పోరాటం చేస్తుంది," అని ఆయన స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, బానోతు చంద్రావతి, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ, పత్తి రైతుల కష్టాల పట్ల ప్రభుత్వం మేలుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమర్, రూరల్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, తదితర ముఖ్య నేతలు, కార్పొరేటర్లు, రైతు సంఘాల అనుబంధ నాయకులు పాల్గొన్నారు.

## పొగమంచులో వాహన ప్రయాణం ప్రమాదకరం: పోలీస్ కమిషనర్

**ఖమ్మం, మహా:** దట్టమైన పొగమంచు సమయాల్లో వాహన ప్రయాణం ప్రమాదకరమని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు నివారించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల పొగమంచు కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల దృష్టిలో పెట్టుకొని స్వల్ప నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని,పొగమంచు కారణంగా రోడ్లపై ఎదురుగా వచ్చే వాహనదారులు పాదచారులను గమనించే సామర్థ్యం గణనీయంగా తగ్గి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా వాహనాలను వేగంగా నడపకూడదని, ముందుగా వాహన పరిస్థితిని తనిఖీ చేసుకోవాలని, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ మాట్లాడటం, అనుకోకుండా ఓవర్‌టేక్ చేయడం, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలు వంటి ప్రమాదకర చర్యలు పూర్తిగా నివారించాలని సూచించారు.



FOLLOW: @ANNTELUGU
19-11-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఇంగ్లీష్ పరిజ్ఞానం పెరగాలి



**ఖమ్మం, మహా:** పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం మెరుగుపర్చి, రీడింగ్ స్కిల్స్ పెంపొందేలాగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. వైరా మున్సిపాలిటీ లోని గుట్టబడి ప్రాథమిక పాఠశాల, రెబ్బవరంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను తిరుగుతూ విద్యా భోదనను గమనించారు. రెండు, మూడు, నాలుగు, ఐదవ తరగతి గదులలో విద్యార్థులతో ప్రత్యేకంగా అందించిన రైమ్స్ ఎలా వున్నాయి అని అడిగారు. బోర్డు పై ఇంగ్లీషు అక్షరాలు, పదాలు, పద్యాలు వ్రాసి వాటియొక్క ఉచ్చారణ, అర్థం చేసుకుంటూ, తిరిగి చెప్పగలుగుతున్నారా, ధ్వనులను బట్టి ఇంగ్లీష్ పదాలను గుర్తిస్తున్నారా అని విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనం బాగుంటుందా.. కోడిగుడ్డు ఇస్తున్నారా.. కూరలు రుచిగా ఉంటున్నాయా.. అని ఆరా తీశారు. అనంతరం రెబ్బవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదవి తరగతి గదిలో విద్యార్థులతో బోర్డు పరీక్షలకు ఏలా సంసిద్ధం అవుతున్నారు అని అడిగి, ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు సులభంగా రాసేందుకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగ పడుతుందని, విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టి భోదన చేయాలన్నారు. ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థ్యంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్ లెట్ తయారు చేయడం జరిగిందని అన్నారు. బుక్లెట్ లో ఉన్న అంశాలను తూ.చ. తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లల చదివే సామర్థ్యం పెంపొందేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఇవో దీక్షారైనా, విద్యా శాఖ సిఎంఓ ప్రవీణ్, వైరా తహసీల్దారు శ్రీనివాసరావు, హెడ్ మాస్టర్ లు, టీచర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రణాళికాబద్ధ సన్నద్ధతతో మెరుగైన ఫలితాలు




**ఖమ్మం, మహా:** పరీక్షలకు విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధమైతే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. వైరా మండలం రెబ్బవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి గదిలో విద్యార్థులతో బోర్డు పరీక్షలకు ఎలా సంసిద్ధం అవుతున్నారు అని అడిగి, ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు సులభంగా రాసేందుకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా చేయవలసిన కార్యచరణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎవరెస్ట్ శిఖరం అధిరోహించే వీరులు సైతం చిన్న, చిన్న లక్ష్యాలను పెట్టుకుంటూ, వాటిని సాధించడం ద్వారా తుది లక్ష్యం చేరుకుంటారని, అదే విధంగా 10వ తరగతి విద్యార్థులు ఉన్న సమయం ప్రణాళిక ప్రకారం వినియోగించుకుంటే పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించగలుగుతారని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో పూర్తి చేయండి

**దమ్మపేట, మహా :** అశ్వారావుపేట నియోజకవర్గంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను లబ్ది దారులు సకాలంలో పూర్తి చేసుకోవాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ హితవుపలికారు. మంగళవారం గండుగులపల్లి లోని తన క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో లబ్దిదారులతో మాట్లాడారు. పలు సమస్యలపై వచ్చిన వినియోగదారుల ను ఆప్యాయంగా పలకరించారు. ఇప్పటి వరకు నిర్మించుకున్న ఇండ్లను అధికారులు ,ప్రత్యేక అధికారులు గ్రామాలలో పర్యటిస్తూ పూర్తయిన ఇండ్ల వివరాలను లబ్దిదారుల నుండి సేకరిస్తున్నారు. అదే విదంగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు కూడా శరవేగంతో ముందుకు సాగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల కేంద్రంలో నిర్మించిన పబ్లిక్ మూత్రశాలలు ,టాయిలెట్ లు సకాలంలో పూర్తి చేయాలని కోరారు. సుమారు గా డిశంబర్ నెలలో స్థానిక సంస్థల ఎన్నికలకు సైరన్ మ్రోగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డ్ చెత్త సమస్య పరిష్కారం చేయాలి

**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం నగరంలోని ఐదు లక్షల మంది నుంచి చెత్త సేకరించి పంపిస్తున్న దానావాయిగూడెం డంపింగ్ యార్డ్ కు శాశ్వత పరిష్కారం చూడాలని సి పి యం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం దానావాయిగూడెం డంపింగ్ యార్డ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ నగరం మధ్యలో డంపింగ్ యార్డ్ వుండటం వల్ల రాపర్తి నగర్, బి సి కాలనీ, రమణగుట్ట ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ ఏరియా అంతా దుర్వాసన వస్తుంది అని, ప్రధానంగా చెత్త కాలపెట్టినప్పుడు ఆ పోగ ఫలితంగా అనారోగ్యం సమస్యలు వస్తున్నాయి అని ఆరోపించారు. జీర్ణకోశం మరియు తీవ్రంగా దగ్గు తో ఆ ప్రాంతం ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారని ఆరోపించారు. గత మంత్రి డంపింగ్ యార్డ్ ను ఇక్కడ నుండి మార్పు చేస్తామని చెప్పారు అని, ఇప్పుడు కొత్తగా వచ్చిన మంత్రి కూడా డంపింగ్ యార్డ్ స్థలం మార్పు చేస్తామని కేవలం హామీలు మాత్రమే ఇస్తున్నారు అని ఆరోపించారు. ఈ సమస్య కు శాశ్వత పరిష్కారం కోసం అధికారులు, మంత్రులు భాధ్యత తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. మరోవైపు చెత్త ను శుద్ధిచేసే బయోమైనింగ్ ప్రక్రియ ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో డంపింగ్ యార్డ్ చెత్త సమస్యకు పరిష్కారం



చేయకపోతే బైపాస్ రోడ్ దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జబ్బర్, మీరా సాహిబ్, నాగులు మీరా, భుక్యా శ్రీనువాసురావు, బోడపట్ల సుదర్శన్, జె వెంకన్న బాబు, గాలి వెంకట్రాది, ఇమామ్, రవీంద్ర, భద్రం , నాగేశ్వరరావు పాల్గొన్నారు

మహా పత్రిక
ANN తెలుగు

# త్వరలో భద్రాద్రి కొత్తగూడెంకు సీఎం రేవంత్

## సీఎం రేవంత్ రెడ్డి కి తుమ్మల ఆహ్వానం

- డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు
- కొత్తగూడెం మైనింగ్ వర్సిటీ ప్రారంభోత్సవానికి రంగం సిద్ధం
- పకడ్బందీ ఏర్పాట్లకు మంత్రి తుమ్మల ఆదేశాలు

**ఖమ్మం, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారికంగా ఆహ్వానించారు. మంగళవారం ముఖ్యమంత్రిని కలిసిన మంత్రి తుమ్మల, విశ్వవిద్యాలయం ప్రారం భోత్సవానికి రావలసిందిగా అభ్యర్థించారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పం దించి, జిల్లా పర్యటనకు ఖచ్చితంగా వస్తానని పేర్కొన్నారు.

### డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు

మంత్రి తుమ్మల ఆహ్వానం మేరకు సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ, డిసెంబర్ 1 నుండి 8 వరకు ఏ తేదీనైనా కార్యక్రమాన్ని చేపట్టవచ్చని సూచించారు. అనుకూలమైన రోజును నిర్ణయించుకుని తెలియజేస్తానని చెప్పడంతో, ముఖ్యమంత్రి పర్యటన ఖరారైంది.

### పకడ్బందీ ఏర్పాట్లకు మంత్రి తుమ్మల ఆదేశాలు

సీఎం పర్యటన ఖరారైన వెంటనే, మంత్రి తుమ్మల అప్రమత్తమై, విద్యా శాఖ సెక్రటరీ శ్రీధర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు , సంబంధిత శాఖలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమ వేదిక, స్టేజ్, లేఅవుట్ పనులను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. రోడ్డు, తాగునీటి వసతులు, పార్కింగ్, రాకపోకలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రత విషయంలో లోపాలు లేకుండా చూసేందుకు పోలీస్ శాఖతో సమన్వయంతో పని చేయాలన్నారు. అలాగే, అతిథుల వసతి, మీడియా సెంటర్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు. విశ్వవిద్యాలయ భవనాలు, ల్యాబ్‌లు, మౌలిక వసతుల పరిశీలనకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు, సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టడానికి సిద్ధమవుతోంది.



### దేశానికే ప్రత్యేక గుర్తింపునిచ్చే వర్సిటీ..

కొత్తగూడెం మైనింగ్ విశ్వవిద్యాలయం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మక సంస్థగా మారనుందని మంత్రి తుమ్మల తెలిపారు. 300 ఎకరాల్లో నిర్మించిన ఈ వర్సిటీలో ఇప్పటికే ఆధునిక ల్యాబ్‌లు, పరిశోధన కేంద్రాలు, అంతర్జాతీయ ప్రమాణాల విద్యా వసతులు కల్పించారు. మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుతో తెలంగాణ విద్యా రంగం జాతీయస్థాయిలో కొత్త గుర్తింపు పొందనుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

### మంత్రి తుమ్మల కృషితోనే సాధ్యమైన ప్రాజెక్ట్

మైనీంగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయడం, దానికి భారత మాజీ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ పేరును నిర్ణయించడం మంత్రి తుమ్మల నిరంతర కృషి వల్లే సాధ్యమయ్యాయని అధికార వర్గాలు తెలిపాయి. ఈ వర్సిటీ ప్రారంభోత్సవం నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు, యువతకు పరిశోధనా మరియు ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అలాగే, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, పరిశోధన సంస్థలు జిల్లాకు రావడానికి మార్గం సుగమం అవుతుందని, విద్య%-%పరిశ్రమల సమన్వయంతో ఉపాధి ఉద్యోగాలు పెరుగుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.



## అయ్యప్ప మండపాన్ని సందర్శించిన బీజేపీ నాయకులు

**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం పట్టణం, 18వ డివిజన్‌లో శ్రీ దివ్య మణికంఠ అన్నదాన సేవ సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప మండపాన్ని బీజేపీ నాయకులు సందర్శించారు. ట్రస్ట్ చైర్మన్ చిర్ర రవి, టీవీ పుల్లం రాజు వారి కమిటీ ఏర్పాటు చేసిన ఈ అయ్యప్ప మండపంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, మండల అధ్యక్షులు గడీల నరేష్‌లు పాల్గొన్నారు. వారు ముందుగా పూజా కార్యక్రమంలో పాల్గొని, అనంతరం జరిగిన మహా అన్నసంతర్పణ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ, హిందూ ధర్మంలో భాగంగా గత ఏడు సంవత్సరాలుగా ప్రతీ కార్తీక మాసంలో ఈ అయ్యప్ప మండపాన్ని ఏర్పాటు చేసి, సుమారు 45 రోజుల పాటు ప్రతిరోజు 1500 మంది అయ్యప్ప భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శ్రీ దివ్య మణికంఠ అన్నదాన సేవ సమితి ట్రస్ట్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వృత్తిరీత్యా వివిధ చోట్ల పనిచేస్తున్న అయ్యప్ప భక్తులందరికీ ఒకే వేదికపై భోజన సౌకర్యాన్ని అందించాలనే లక్ష్యంతో, ఆలయాన్ని తలపించే వాతావరణంలో మండపాన్ని ఏర్పాటు చేసి, నిత్యం అయ్యప్ప నామస్మరణ, శరణు ఘోషతో ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండప సభ్యులు శ్రీరాముల వీరభద్రం, నిదిగొండ శేఖర్, పుట్ట మల్లికార్జున్, కూరపాటి రవితేజ, ఉప్పల భూపతి రెడ్డి, శ్రీనివాస్ మరియు బీజేపీ నాయకులు నెల్లూరి బెనర్జీ, బండ్ల రిగాన్ ప్రతాప్, పొట్టిమూతి జనార్దన్, గడల నరసింహారావు, నేరెళ్ల శ్రీనివాస్, పాలేపు రాము, మేడ సంపత్ పాల్గొన్నారు.

## మరకద్రవ్యాల వినియోగం విద్యార్థి దశను విచ్ఛిన్నం చేస్తుంది




**సత్తుపల్లి, మహా:** మండల పరిధిలోని సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీస్ (ఐ.సి.డి.ఎస్), జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) సంయుక్త ఆధ్వర్యంలో మారకద్రవ్యాల నిర్మూలనపై కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు నషాముక్తు భారత్ అభ్యాన్ 5 పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, సెక్రెటరీ దాసరి ప్రభాకర్ మాట్లాడుతూ మారకద్రవ్యాల వినియోగం విద్యార్థి దశను విచ్చన్నం చేస్తుందని, ఆలోచన శక్తిని హరిస్తుందని అన్నారు. చిన్న వయసులోనే అవయవాలపై ప్రభావం చూపి మానసిక ఆందోళన, వ్యక్తిత్వ వికాసం పై పూర్తి ప్రభావం చూపుతోందని భవిష్యత్తును అంధకారం చేస్తుందని అన్నారు. యువత విజ్ఞతతో మారకద్రవ్యాల వినియోగం వ్యతిరేకిస్తూ భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారిన తమ స్నేహితులను సాయిస్ఫూర్తి కళాశాల విద్యార్థులు బాధ్యతగా వ్యవహరించి మారకద్రవ్యాల వినియోగాన్ని నివారించాలని సూచించారు. కళాశాల సైన్స్ విభాగ దళపతి షేక్. మీరాసాహెబ్ మాట్లాడుతూ మారకద్రవ్యాల వాడకం చట్టరీత్యా నేరమని, వాటి వినియోగం సమాజం నుండి వెలివేసే విధంగా ప్రవర్తింప చేస్తుందని అన్నారు. ప్రభుత్వాలు డ్రగ్స్ వినియోగంపై కఠిన శిక్షలు విధిస్తుందని వాటిని ప్రతి ఒక్కరు తెలుసుకొని క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. ముఖ పరిచయం లేని వ్యక్తుల మాటలు విని మారకద్రవ్యాల వినియోగంపై ఆకర్షితులు కావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఊటుకూరి శేషారత్నం, ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్లు ఈ.గంగాజలం, వి.సునీత, ఆర్.రజిని, ఎన్. రమాదేవి, ఎన్.ఎస్.ఎస్ అధికారి బలుసుపాటి. సీతారాములు, కళాశాల వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు



# కాంగ్రెస్ పాలనలో రైతులకు పెద్దపీట

## రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే ఇందిర మ్మ ప్రభుత్వ లక్ష్యం

## పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**బూర్గంపాడు మహా:** కాంగ్రెస్ పాలనలో రైతులకు పెద్దపీట వేసింద ని, రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే ఇం దిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర గ్రామంలో ఏర్పా టుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొను గోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. సింగిల్‌విండో, ఐకేపీ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేం ద్రాల్లో అమ్ముకుని మద్దతు ధర పొందాలని ఆ యన తెలిపారు. సన్నవడ్లకు క్వింటాకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని ఆయన పేర్కొన్నారు. ధాన్యంలో తరుగు పేరుతో కోతలు లేకుండా చివరి గింజవ రకు ధాన్యం కొనుగోలు చేస్తామని ఆయన పే ర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రైతులకు డబ్బులు చెల్లించేలా చర్య లు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు ధాన్యంలో తేమ శాతం ఉం డేలా రైతులు చూసు కోవాలని ఆయన తెలిపా రు. రైతుకు అండగా ఉంటానని, ఏ చిన్న సమ స్య తలెత్తినా ఫోన్ చేస్తే స్పందిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ తాతారా వు, ఎంపీడీవో జమలా రెడ్డి, తహశీల్దార్ కేఆర్ కే వి ప్రసాద్, మండల వ్యవసాయ శాఖ అధికా రి శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దు గ్గెంపూడి కృష్ణారెడ్డి, మండల ముఖ్య నాయకు లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పాండవ బస్తీలో కుంతీ దేవి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం


మండల కేంద్రమైన బూర్గంపాడులోని పాండవ బస్తీలో కుంతీదేవి ఉత్సవాలలో పినపాకఎమ్మె ల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్ర మాల్లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా కాల నీవాసులు, కుంతీదేవి ఉత్సవ నిర్వాహ కులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ఘనం గా స్వాగతం పలికి శాలువాలతో సన్మానించా రు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మాజీ సర్పంచ్ పుట్టి కుమారి, కాంగ్రెస్ పార్టీ బి -బ్లాక్ అధ్యక్షరాలు బర్ల నాగమణి కాంగ్రెస్ పార్టీ నా యకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

### 20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో బూర్గంపాడు మండలంలో గల గ్రామాలలో ని ర్మించిన సిసి రోడ్లను పినపాక ఎమ్మెల్యేపాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. బూర్గంపాడు మండలం గ్రామపంచాయతీ పరిధిలో గల గౌత మీపురం కాలనీ, నాగినేని ప్రోలు, రెడ్డిపాలెం గ్రామాలలో నిర్మించిన 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రా రంభించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో జమలా రె డ్డి, పి ఆర్ డిఈ వెంకటేశ్వర్లు, పిఆర్ ఏఈ చా రి, ప్రభుత్వాధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్లో మాదకద్రవ్యాల నిరోధంపై అవగాహన

**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం నగరంలోని ఎస్సీ ప్రభుత్వ హాస్టల్ (బి)లో నేడు నషా ముక్త భారత్ అభియాన్, మిషన్ పరివర్తన కార్యక్రమాల భాగంగా మాదకద్రవ్యాల నిరోధంపై అవగాహ న కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు మాదకద్రవ్యాలు వాడటం వల్ల కలిగే అనర్థాల ను వివరించారు. అనంతరం విద్యార్థు లతో మాదకద్రవ్యాలను దూరంగా ఉంచాలని ప్రతిజ్ఞ చేయించారు.



## పటిష్ట నిఘా ఉండాలి

**ఖమ్మం, మహా:** సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద నిఘా పటిష్టంగా చేపట్టాలని, ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం జిల్లాలోకి రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా పౌరసరఫరాల అధికారి, ముదిగొండ మండలం వల్లభి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్, ధాన్య కొనుగోలు కేంద్రాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి మాట్లాడుతూ, మద్దతు ధరతో పాటు, సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తున్నందున, ఇతర రాష్ట్రాల నుండి సన్న ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ధాన్య రవాణాకు సంబంధించి పత్రాలు తనిఖీ చేయాలని, అక్రమ రవాణా అయితే కేసులు నమోదు చేసి, వాహనాలు సీజ్ చేయాలని అన్నారు. చెక్ పోస్ట్ నిర్వహణ రిజిస్టర్లు పరిశీలించారు. అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ డిటి విజయ్ బాబు, అధికారులు, తదితరులు ఉన్నారు.



## మందడినర్సాయిగూడెంలో కూరగాయల సంత ప్రారంభం

**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం ఈశ్వరమాదారం గ్రామపంచాయతీ పరిధిలోని మందడినర్సాయిగూడెంలో కూరగాయల సంతను ఏర్పాటు చేశారు. మంగళవారం సీడీసీ చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి, గ్రామస్థులు సంతను ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రానికి కొంత దూరప్రాంతాలకు వారాంతపు సంత లేకపోవడంతో ప్రజలు కూరగాయలు, నిత్యావసరాలకు వెళ్ళేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల కోరిక మేరకు మంగళవారం రోజున వారంతపు సంతను ప్రారంభించామని తెలిపారు.



## నషా ముక్త్ భారత్ అభియాన్ మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

**మణుగూరు, మహా:** మణుగూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రాల్లో మంగళవారం నషా ముక్త భారత్ అభియాన్ లో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా పిహెచ్ సీ వైద్యులు ఈ సందర్భంగా విద్యార్థులకు, ప్రజలకు డ్రగ్స్ గంజాయి లాంటి మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఇతరులను కూడా మాదకద్రవ్యాలకు ప్రోత్సహించకూడదని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ..డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలు శారీరక ఆరోగ్యాన్ని వేగంగా క్షీణింపజేస్తాయని పేర్కొన్నారు. ప్రతి రోజూ తక్కువ మోతాదులో వాడినా, నాడీ వ్యవస్థపై ప్రమాదకర ప్రభావం చూపించి జీవనశైలిని పూర్తిగా దెబ్బతీస్తాయని వైద్యులు హెచ్చరించారు. యువతను లక్ష్యం చేసుకుని డ్రగ్ మాఫియా వ్యూహాలు మార్చుకుంటున్నందున కుటుంబాలు, సమాజం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజలకు నషా వ్యసనాల ప్రభావం, వాటి నుండి బయటపడే మార్గాలు, అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలపై సమాచారాన్ని సిబ్బంది అందించారు. కార్యక్రమంలో డాక్టర్ నిశాంత్ రావు, డాక్టర్ సునీల్ (ఆయుష్), డాక్టర్ పావని తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## మాదిగ వనసమారాధన కరపత్రం ఆవిష్కరణ



**మహా, ఖమ్మం రూరల్:** ఖమ్మంరూరల్ మండలం రెడ్డిపల్లిలోని ఓ ఫంక్షన్ హాల్ నందు మాదిగల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పాలేరునియో జకవర్గ స్థాయి మాదిగ వసమా రాధన కరపత్రాన్ని మంగళ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిసెంబర్ మొదటివారంలో నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన కార్యచరణపై చర్చించుకున్నారు. మాదిగ కుటుంబ సభ్యులు కుటుంబాలతో సహా పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి భాస్కర్, కందుకూరి వెంకటనారాయణ, అశోక్, దాసు, రవి, శేఖర్, గర్జన్, అనిల్, రాంబాబు, వెంకటేశ్వర్లు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# బస్తర్ అడవి గుండెల్లో ఆరిన 'మాస్టర్ మైండ్' నిప్పు

**ఖమ్మం బ్యూరో, మహా:** దండకారణ్యం అడవి.. నిత్యం ఉరుముతున్న తుపాకీ చప్పుళ్లతో అలసిపోయిన ఆ అరణ్యానికి మంగళవారం ఒక విషాద నిశ్శబ్దం అలుముకుంది. ఆ నిశ్శబ్దం, భారత భద్రతా బలగాలకు దశాబ్దాల కల నెరవేరిన సంతోషాన్ని ఇవ్వవచ్చు. కానీ, ఒక తల్లికి, ఒక సిద్ధాంతానికి నిబద్ధుడైన ఒక మనిషికి మాత్రం అది హృదయ విదారకమైన అంతం. అతని పేరు హిడ్మా. కేవలం ఐదున్నర అడుగుల బక్కపలచని శరీరం, కానీ అతని మెదడుకు ఉన్న శక్తి ముందు వేలాది మంది సైన్యం కూడా నిస్సత్తువకు లోనయ్యేది. బస్తర్ అడవుల గురించి అతని గుండెకు తెలిసినంతగా మరెవరికీ తెలియదు. అందుకే అతను ఏళ్ల తరబడి అజేయంగా నిలిచాడు. ఇతరులు తుపాకీతో పోరాడితే, ఇతను వ్యూహంతో పోరాడాడు. అతని 'మాస్టర్ మైండ్' ఆలోచనలే 2010 దంతెవాడలో 76 మంది జవాన్లను పొట్టనబెట్టుకున్న దాడికి, ఇతర భారీ మారణహోమాలకు కారణమయ్యాయి. అయితే, ఈ పవర్ఫుల్ నాయకుడి కథలో అత్యంత బాధాకరమైన భాగం, అతని తల్లి. మావోయిస్టు అగ్ర నాయకులు ఒకరి తర్వాత ఒకరు ఎన్‌కౌంటర్లలో నేలకొరుగుతున్నా, లొంగిపోతున్నా, హిడ్మా మాత్రం తన పంథా మార్చుకోలేదు. ఇటీవల, ఛత్తీస్‌గఢ్ ఉపముఖ్యమంత్రి అతని స్వగ్రామం పూర్వతికి వెళ్లి, ఆ ముసలి తల్లితో మాట్లాడారు. కళ్ళ నిండా నీళ్లతో, గుండె నిండా బెంగతో ఉన్న ఆ తల్లి చేత తన కొడుకు లొంగిపోవాలని వేడుకునే వీడియోను తీయించారు. అది కేవలం ఒక రాజకీయ ప్రయత్నం కాదు, ఒక బిడ్డకు తల్లి పంపిన అత్యంత ఆఖరి, హృదయపూర్వక పిలుపు."నాన్నా, లొంగిపో. అడవి జీవితం చాలు. ఇంటికి రా," అని ఆమె కన్నీళ్లు విజ్ఞప్తి చేశాయి.కానీ, హిడ్మా తన గుండెను బండరాయిగా మార్చుకున్నాడు. చిన్న వయసులోనే బాల సంగం క్యాడర్‌గా అడవిలో అడుగుపెట్టిన ఆ గిరిజన బిడ్డ, తల్లి ప్రేమకు, కుటుంబ బంధాలకు అతీతంగా తాను నమ్మిన సిద్ధాంతానికి మాత్రమే విధేయుడయ్యాడు. లొంగిపోతే దొరికే జీవితం కంటే, తన ఆశయాల కోసం చావడం గొప్పదని నమ్మాడు. 'చావనైన చస్తాను కానీ తలవంచను' అనే పంతంతో నిలిచాడు. మంగళవారం నాడు, భద్రతా బలగాలు అతడిని చుట్టుముట్టినప్పుడు, మరోసారి లొంగిపోవాలని హెచ్చరించారు. అది అతని ఆఖరి అవకాశం. కానీ, తన ముందు నిలబడిన చావును కూడా లెక్క చేయకుండా, అతను కాల్పులు జరిపాడు. అతనితో పాటు అతని భార్య, మరో నలుగురు సహచరులు నేలకొరిగారు. అడవిలో ఏళ్ల తరబడి రాజీలేని పోరాటం చేసిన ఒక వ్యక్తి జీవితం.. చివరికి ఒక అరణ్యపు నేలపై, రక్తపు మరకలతో, కాల్పుల శబ్దంలో విషాదాంతమైంది. హిడ్మా తన సిద్ధాంతం కోసం మరణించాడు. కానీ, అతని తల్లి గుండెల్లో ఆరిన కొలిమి, దండకారణ్యం చరిత్రలో ఒక మానవీయ విషాద చిహ్నంగా మిగిలిపోయింది. అతని మరణం భద్రతా విజయమే కావచ్చు, కానీ అది కోల్పోయిన ఒక గిరిజన బిడ్డ కథ, ఒక తల్లి ఆఖరి ఆశ విఫలమైన రోదనం.

# మధిరలో భూవివాదంపై సంచలనం!

## నాగార్జునపై బెదిరింపుల కేసు నమోదు... రెండేళ్ల భూతగాదాపై చట్టపరమైన చర్యలు



**మధిర, మహా:** మధిర నియోజకవర్గ కేంద్రంలో గత రెండేళ్లుగా నలుగుతున్న సంచలనాత్మక భూవివాదంపై ఎట్టకేలకు మధిర టౌన్ పోలీసులు విచారణ చేపట్టి కేసు నమోదు చేశారు. రిటైర్డ్ ఎంఈఓ అనుమోలు భాస్కరరావు ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు మేరకు పట్టణానికి చెందిన చెరుకూరి నాగార్జునపై కేసు నమోదైనట్లు టౌన్ సిఐ రమేష్ తెలిపారు. వివరాల్లోకి వెళితే, మధిర మున్సిపాలిటీ పరిధిలోని మధిర – విజయవాడ రోడ్డులో గల సర్వే నెంబర్ 221లో 254.8 చదరపు గజాల స్థలాన్ని తాను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నానని అనుమోలు భాస్కరరావు పేర్కొన్నారు. సెప్టెంబర్ 10వ తారీఖున ఆయన తన స్థలం వద్దకు వెళ్లి పిచ్చి మొక్కలు పీకిస్తుండగా, అక్కడికి వచ్చిన చెరుకూరి నాగార్జున అడ్డుకున్నాడని ఫిర్యాదులో తెలిపారు. నాగార్జున తనను బెదిరిస్తూ, "ఇది నా స్థలం, దీంట్లోకి వస్తే నీ సంగతి చూస్తా, నీ అంతు తేలుస్తా, నీకు దిక్కున్న కాడ చెప్పుకో" అని భయభ్రాంతులకు గురిచేసినట్లు భాస్కరరావు పేర్కొన్నారు. అనుమోలు భాస్కరరావు ఫిర్యాదుపై స్పందించిన టౌన్ సిఐ రమేష్ తక్షణమే విచారణ చేపట్టి, చెరుకూరి నాగార్జునపై క్రైమ్ నెంబర్ 224/25 కింద సెక్షన్ 329(3), 259(%ఎ%), 351(2) బి.ఎన్.ఎస్ యాక్ట్‌ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీని కూడా పోలీసులు భాస్కరరావుకు అందించినట్లు మీడియాకు తెలియజేశారు. ఈ భూవివాదంలో తాను తప్పు చేయనిది ఎవరికీ లొంగనని, భయపడనని, డబ్బులు ఇవ్వనని పట్టు వదలని విక్రమార్కుడిలా పోరాడి చట్టపరంగా కేసు నమోదు చేయించిన అనుమోలు భాస్కరరావు ధైర్యాన్ని మధిర పట్టణ ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయనేది ఈ కేసు నమోదుతో తేటతెల్లమైందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# సింగరేణిని కాపాడేది టీబీజీకేఎస్ మాత్రమే: మిరియాల రాజిరెడ్డి



**మణుగూరు, మహా:** సింగరేణి సంస్థ భవిష్యత్తును రక్షించేది, కార్మిక హక్కులను కాపాడేది టీబీజీకేఎస్ మాత్రమేనని యూనియన్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి స్పష్టం చేశారు. మణుగూరు టీబీజీకేఎస్ కార్యాలయంలో నిర్వహించిన కేంద్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో జాతీయ సంఘాలు పోగొట్టిన వారసత్వ హక్కులను కేసీఆర్ చల్లని చలువతో తిరిగి సాధించిన యూనియన్ ఇదేనని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏఐటీయూసీ, ఐఎన్ టియుసిలు కార్మికుల హక్కులను కోల్పోతున్న నేపథ్యంలో, వాటిని తిరిగి సాధించేందుకు టీబీజీకేఎస్ రాజీ లేని పోరాటం చేస్తుందన్నారు. కొంతమంది యూనియన్‌ను భ్రష్టుపట్టించిన సమయంలో కార్యకర్తలంతా మొక్కవోని దీక్షతో యూనియన్ పునర్నిర్మాణానికి తోడ్పడటం అభినందనీయమని పేర్కొన్నారు. టీబీజీకేఎస్‌ను తిరిగి నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించిన కేటీఆర్, కొప్పుల ఈశ్వర్లను కార్మిక వర్గం ఎప్పటికీ మరిచిపోదని చెప్పారు. టీబీజీకేఎస్ సాధించిన అనేక హక్కులను యాజమాన్యం కాళ్ల వద్ద పెట్టి తమ పైరవీలు, ఆర్థిక లాభాలకే ప్రాధాన్యం ఇచ్చిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు కార్మికుల సమస్యలపై ఎప్పుడూ చొరవ చూపలేదని విమర్శించారు. అనంతరం సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. వాటిలో ప్రధానంగా సింగరేణి సంస్థ భవిష్యత్తు కోసం కొత్త బ్లాకులను సింగరేణికి కేటాయించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ప్రదర్శనలు, ధర్నాలు చేపట్టడం, ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలని బొగ్గుగని కార్మికుల తరపున డిమాండ్, సింగరేణి వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలపై ప్రజలను చైతన్యపరచడం, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన రూ.46 వేల కోట్లు యాజమాన్యం తక్షణమే రాబట్టాలి, మెడికల్ బోర్డు ప్రతినెల నిర్వహించాలి, విధులకు గైర్హాజరు కారణంగా కార్మికులను అవమానించే విధంగా విడుదల చేసిన సర్క్యులర్‌ను ఉపసంహరించాలి, డిపెండెంట్ ఉద్యోగ అర్హతపై విజిలెన్స్ విచారణ ఉత్తర్వులు వెంటనే రద్దు చేయాలి, సీఎంపిఎఫ్ చీటీలను తక్షణమే అందజేయాలి. సమావేశంలో చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామమూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపెల్లి రవి, మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు, 11 డివిజన్ల వైస్ ప్రెసిడెంట్లు, కేంద్ర కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యూ భద్రాద్రి జిల్లా మహాసభ



**మణుగూరు, మహా:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) 23వ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో నిర్వహించిన పిడిఎస్ యు జిల్లా స్థాయి మహాసభలు మంగళవారం ముగిసాయి. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ మాట్లాడుతూ.. పిడిఎస్ యు జిల్లా కమిటీని ఎన్నుకున్నామని తెలిపారు. 15 మంది సభ్యులతో నూతన జిల్లా కమిటీ, 5 మంది సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా బుర్ర వీరభద్రం, జిల్లా కార్యదర్శిగా మునిగెల శివ ప్రశాంత్ లు ఎన్నికయ్యారన్నారు. వీరితోపాటు ఉపాధ్యక్షులుగా బి సాయి, సహాయ కార్యదర్శిగా బి నరేందర్, కోశాధికారిగా సిహెచ్ స్పందనలను ఎన్నుకున్నామన్నారు. కమిటీ సభ్యులుగా పార్థు, తరుణ్, గణేష్, శ్రావణి, అఖిల్, రామ్ చరణ్, శ్రావణ్ ప్రేమ్ లు ఎన్నికైనట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి వచ్చిన 124 మంది ప్రతినిధులు విద్యారంగ సమస్యలపై చర్చించి పలు కీలక తీర్మానాలను ఆమోదించారు. వీటిలో ప్రధానంగా.. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.9 వేల కోట్ల ఫీజు రీయింబర్సమెంట్, స్కాలర్‌షిప్‌లు తక్షణం విడుదల చేయాలి, వసతి గృహాల డైట్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలు వెంటనే ఇవ్వాలి, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక, నాన్–టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి, ఎంఈఓ, డిప్యూటీ డీఈఓ, డీఈఓ పోస్టులను రెగ్యులర్‌గా భర్తీ చేయాలి, జిల్లాలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి, డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి తరగతి గదులు, హాస్టల్ భవనాలు నిర్మించేందుకు నిధులు కేటాయించాలి, అద్దె భవనాల్లో ఉన్న వసతి గృహాలకు శాశ్వత భవనాలు నిర్మించాలి, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించి విద్యాహక్కు చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి, రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలి, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి, ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, నాన్–టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలనే అంశాలలోతోపాటు తదితర అంశాలపై తీర్మానం చేశారు.

# కోలాహాలంగా నాయి బ్రాహ్మణుల వనసమారాధన

**ఖమ్మం సిటీ, మహా:** నాయి బ్రాహ్మణుల వనసమారాధన కోలాహాలంగా జరిగింది. ఖమ్మం నగరంలోని చెరుకూరి వారి మామిడితోటలో 'ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక' ఆధ్వర్యంలో మంగళవారం నాడు నాయి బ్రాహ్మణులు వనసమారాధన వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నాయి బ్రాహ్మణ వనసమారాధన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రిటైర్డ్ డిజిపి పూర్ణ చందర్ రావు, రిటైర్డ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దుగ్యాలా అశోక్, బీసీ జేఏసీ నాయకులు దేవరకొండ సైదులు, ఆలిండియా బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ యూనివర్సిటీ చైర్మన్ గౌడ కిరణ్ కుమార్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ వేడుకలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి నాయి బ్రాహ్మణులు 5 వేల మందికి పైగా రావడం ఐకమత్యానికి నిదర్శనమన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాయి బ్రాహ్మణులందరూ ఒక కుటుంబంగా ఒకే వైదికపైకి తీసుకురావడం గొప్ప అనుభూతి నిచ్చిందన్నారు. ఇది భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. పిల్లలు, మహిళలు, యువత పాటలు, ఆటలు, కేరింతలతో సరదాగా గడిపే ఈ మధుర క్షణాలు తమ తరాల వారసులకు



శాశ్వతంగా గుర్తుండాలన్నారు. ముఖ్యంగా నాయి బ్రాహ్మణులు విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, సేవా రంగాల్లో ఐకమత్యంతో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. అనాదిగా కులవృత్తితో సమాజ సేవా కార్యక్రమాల్లో ఉంటున్నప్పటికీ అవకాశం ఉన్నంత వరకు రాజకీయ నాయకులుగా, పాలకులుగా ఎదిగినప్పుడే నాయి బ్రాహ్మణ సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ వనసమారాధనలో ఉద్యోగస్థులు, రిటైర్డ్ ఉద్యోగులు, వ్యాపారస్థులు, వృత్తి దారులు, చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ఆడి పాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాయి బ్రాహ్మణులు కుటుంబ సమేతంగా తరలివచ్చి విజయవంతం చేసినందుకు సంతోషంగా ఉందని, ఆధ్యాత్మికత, ఆహ్లాదం, ఐక్యమత్యంగా ఉండటం వలన ఈ కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. ఈ సంవత్సరం మొదలుకొని ప్రతి సంవత్సరం జరిగే వనమహోత్సవాలు నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి వేదికవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నగర అధ్యక్షులు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీశ్, సంఘం జిల్లా అధ్యక్షులు నంద్యాల నర్సింహారావు, జిల్లా సెక్రటరీ రావులపాటి శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిపాక బాబురావు, కుదురుపాటి వెంకటేశ్వరరావు, దుర్గయ్య, చాగంటిపాటి వాసు, సూత్రపు రాంబాబు, రాచమళ్ళ అభి, గుండ్లపల్లి శ్రీనివాస్, నగర ప్రధాన కార్యదర్శి సురభి సైదులు, నగర గౌరవ అధ్యక్షులు నంద్యాల రాము పాల్గొన్నారు.

## శక్తి కేంద్రాల బలోపేతమే లక్ష్యం

**ఖమ్మం, మహా:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే లక్ష్యంతో కార్యకర్తలు నాయకులు శక్తి వంచన లేకుండా పని చేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వర్లు,నల్లగట్టు ప్రవీణ్ కుమార్అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఖమ్మం



అసెంబ్లీ స్థాయి కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథిగా పాల్గొని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు.క్షేత్రస్థాయిలో ప్రతి కార్యకర్తనూ శక్తివంతం చేస్తేనే పార్టీ అఖండ విజయం సాధిస్తుందని ఉద్ఘాటించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మండల, బూత్ స్థాయి నాయకత్వం కీలకపాత్ర వహించాలని కోరారు.జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ మిశ్రా, జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావులు బూత్ కమిటీల నిర్మాణం, వాటిని మరింత పటిష్టం చేసే అంశం, అలాగే శక్తి కేంద్రాల నిర్మాణం మరియు సమర్థవంతమైన కార్యాచరణ గురించి నాయకులకు దిశానిర్దేశం చేశారు. మండల కమిటీలు, పదాధికారుల నియామకం, వారి క్రియాశీలక పాత్రకు సంబంధించిన అంశాలపైనా లోతుగా చర్చించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు ,వక్కలంక సుబ్రహ్మణ్యం , జిల్లా ఆఫీస్ సెక్రటరీ నక్క రవి , జిల్లా ఐటీ కన్వీనర్ బోయినపల్లి సురేష్ , జిల్లా నాయకులు తాజ్నోత్ భద్రం తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలతో మద్దతు ధర

**కారేపల్లి, మహా :** రైతులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర లభిస్తుందని తహసిల్దార్ అనంతుల రమేష్, ఏడీఓ తుమ్మలపల్లి కరణశ్రీ లు అన్నారు. మంగళవారం కారేపల్లిలో ఐకేపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా



వారు మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధర రూ. 2389 తో సన్న రకాల వడ్లను కొనుగోలు చేస్తుందని, దానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందన్నారు. రైతులు మధ్య దళారులకు ధాన్యాన్ని విక్రయించి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించుకోవాలని కోరారు. ఐకేపీ ఆధ్వర్యంలో మాధారం, కారేపల్లి, మాణిక్యారం, సోసైటీ ఆధ్వర్యంలో విశ్వనాథపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, ఏవో బట్టు అశోక్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాష్, ఇమ్మడి తిరుపతిరావు, పొలగాని శ్రీనివాస్, కిలారి అప్పారావు, మల్లెల నాగేశ్వరరావు, దారావత్ వినోద్, హనీఫ్, ఏకేపీ సీసీ గౌషియా బేగం, ఏఈఓ ప్రమీల, ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు చీకుర్తి సుజాత, నాయిని కళఘ్నవేణి స్వరూప, భయ్యా జయ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏడిఏ

**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలంలోని ఎరువుల దుకాణా లను వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ మంగళవారం తనిఖీ నిర్వహించారు. దుకాణాలలోనే ఎరువులు, పురుగుమందుల స్టాకు తో పాటు, విక్రయించిన ఎరువులకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన క్రిమిసంహారక



మందులు, ఎరువులను అందజేయాలని ఆమె సూచించారు. ప్రస్తుతం యూరియా రైతులకు అందుబాటులో ఉంచేందుకు లైసెన్స్ కలిగి ఉన్న ఎరువుల దుకాణదారులకు కూడా సరఫరా చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## బాల్యవివాహ నిర్మూలనపై మణుగూరులో అవగాహన

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు మణుగూరు ఏరియా సింగరేణి హైస్కూల్లో బాల్యవివాహాల నిర్మూలనపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ




కార్యక్రమాన్ని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా వందరోజుల ప్రచార ఉద్యమం గోడపత్రికను సింగరేణి పాఠశాల హెచ్ఎం ఆర్ కళ్యాణి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హెచ్ఎం కళ్యాణి మాట్లాడుతూ.., భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను బాల్యవివాహ రహిత జిల్లాగా మార్చాలనే జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. బాల్యవివాహాలు ఆడపిల్లల విద్యకు, భవిష్యత్తుకు అడ్డంకులవుతున్నాయని, విద్యతోనే వారికి శక్తి-సామర్థ్యాలు పెరుగుతాయని ఆమె పేర్కొన్నారు.

## కనుల పండుగ మహా పడిపూజ

**బూర్గంపాడు మహా:** బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని భారతి భవన్ లో సోమవారం రాత్రి బాసిపోయిన గంగరాజు బ్రదర్స్ ఆధ్వర్యంలో మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు.ఆధ్యాంతం కనుల పండుగగా సాగిన ఈ పూజ కార్యక్రమంలో అయ్యప్పస్వామి మాలదారులు భక్తిశ్రద్ధలతో స్వామి కీర్తనలు భారతీయ భవన్లో మారుమోగాయి. సుమారు 300 మంది స్వాములు పాల్గొన్న ఈ భక్తి కార్యక్రమంలో 18 మెట్ల పడిపూజ అయ్యప్ప కు నిర్వహించిన పూజ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అయ్యప్ప స్వామి విగ్రహాన్నిభారీగా హాజరైన భక్తుల మధ్యలోంచి స్వామి వారిని పడిపూజ వరకు గురు స్వాములతో కలిసి తోడుకొని వెళ్లారు. స్వామి అయ్యప్ప భజనలతో ప్రాంతమంతా భక్తిపారావశ్యంతో పులకించిపోయింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## మౌలిక వసతులు కల్పించండి

**బూర్గంపాడు మహా:** బూర్గంపాడు మండలం మోతే పంచాయితీ పరిధిలోని చింతకుంట గ్రామానికి చెందిన గిరి జనులు మా గ్రామానికి మౌలిక వసతులు కల్పించాలని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో ఫిర్యాదు చేశారు. మా గ్రామానికి కనీసం రో డ్డు సౌకర్యం కరెంటు మంచినీళ్లు చిన్నపిల్లల కు బడి లేవని పేర్కొన్నారు. గత 30 సంవ త్స రాలుగా ఇక్కడే ఉంటున్నామని,మమ్మల్ని ఎవ రు పట్టించుకోవడం లేదని, కనీసం ఏదైనా జ బ్బు చేసిన గర్భిణీ స్త్రీలు హాస్పిటల్ కి వెళ్ళా లంటే అంబులెన్స్ కూడా వచ్చే పరిస్థితి లేదని వారు పేర్కొన్నారు.గత ఎనిమిది సంవత్సరాల క్రితం ఒక బాలింత మార్గం మధ్యలోనే చనిపోయిందని, ఇప్పటివరకు వైద్యం అందుకు సు మారు 8 మంది మార్గం మధ్యలోనే చనిపో యారని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం నుండి కావలసిన హక్కులు మొత్తం ఆధార్ కార్డు కులం సర్టిఫికెట్ ఓటర్ ఐడి జాబ్ కార్డ్ అన్ని కలిగి ఉన్నామని,ఏ పాపం చేశామని అధికారులు నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదని, మేము ఆదివాసి గిరిజనుల అయి నందుకే మమ్ములను ఎవరూ పట్టించుకోవటం లేదని వారు పేర్కొన్నారు.







# జర్నలిస్టు సాంబశివరావు మృతికి సంతాపం

- పలువురు నేతల నివాళి
- టీడబ్ల్యూజేఎఫ్ నేతృత్వంలో కుటుంబానికి ఆర్థిక సహాయం
- శోకసంద్రమైన కామేపల్లి

**కామేపల్లి,మహా:** కామేపల్లి మండల కేంద్రంలో మీసేవ నిర్వహిస్తూ... విలేకరిగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టు ముక్తి సాంబశివరావు ( 40) గుండెపోటుతో సోమవారం రాత్రి మృతి చెందారు. ఆయన స్వగృహంలో ఉంచిన భౌతిక కాయాన్ని వివిధ పార్టీల నాయకులు, టీడబ్ల్యూజేఎఫ్ నేతలు సందర్శించారు. సాంబశివరావు మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన మీసేవ ద్వారా దాదాపుగా ఉచిత సర్వీస్ అందిస్తూ అందరి తలలో నాలుకలా ఉండే సాంబశివరావు ఆకస్మికంగా మృతి చెందటం స్థానికులను కలచివేసింది. ఆయన మరణ వార్త విన్న వెంటనే జనం భారీగా తరలివచ్చారు.

**టీడబ్ల్యూజేఎఫ్ నేతృత్వంలో రూ.1.30 లక్షల ఆర్థికసాయం**

సాంబశివరావు మరణ వార్త తెలిసిన వెంటనే టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, జానీపాష ఆయన భౌతిక కాయాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. జర్నలిస్ట్ సాంబశివరావు కుటుంబస్థితిగతులను చూసి పలువురు ప్రముఖులతో మాట్లాడి రూ. 1.30 లక్షల ఆర్థిక సహాయం చేయించారు. వారికి కాంగ్రెస్ జిల్లా నాయకులు, రాష్ట్ర అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు చరణ్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు సహకరించారు. గిరిజన జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలబడిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలను అభినందించారు.

### సంతాపం తెలిపిన నేతలు..

జర్నలిస్ట్ సాంబశివరావు మృతికి పలువురు సంతాపం తెలిపారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఫోన్ చేసి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆయనతో పాటు డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, తోటకూరి శివయ్య, ధనియాకుల హన్మంతరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బావ్ సింగ్, మాజీ సర్పంచ్ అజ్మీరా రామదాస్, మాజీ ఎంపిటిసి సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, జర్నలిస్టులు కోటగిరి రాము, తెల్లబోయిన రాము, కె.గోపి, ఎస్కే ఇబ్రహీం, చిలుముల శ్రీనివాస్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# గూడూరు పాడు గ్రామ అభివృద్ధికి 8 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు

**ఖమ్మం రూరల్, మహా:** ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో గూడూరు పాడు గ్రామ అభివృద్ధికి 8 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేశామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం రూరల్ మండలం గూడూరు పాడు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గూడూరు పాడు నుండి ఆకేరు వయా శ్మశానవాటిక వరకు కోటి 10 లక్షలతో, ఎం.వి.పాలెం – గూడూరు పాడు రోడ్డు నుండి గూడూరు పాడు చెరువు అలుగు వరకు 3 కోట్ల 30 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. గూడూరు పాడు నుండి గొర్లపాడు



వరకు 2 కోట్ల 97 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గూడూరు పాడు గ్రామానికి అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం కోసం 35 లక్షలు, ఆరోగ్య ఉప కేంద్ర భవనానికి 21 లక్షల రూపాయలు, త్రాగునీటి కోసం 7 లక్షల రూపాయలు మంజూరు చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గూడూరు పాడు గ్రామానికి 8 కోట్ల 50 లక్షలు అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు కోల్డ్ స్టోరేజ్ రోడ్డు మార్గం మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పేదలకు ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చేందుకు ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉగాది నుంచి పేదలకు సన్న బియ్యం సరఫరా, రాష్ట్ర వ్యాప్తంగా 16 లక్షల నిరుపేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. గత పాలకులకు పేదలకు ఇండ్లు అందించాలనే ఆలోచన రాలేదని , ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో నాలుగున్నర లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, గూడూరు పాడు గ్రామంలో 17 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ నరసింహా రావు, ఎంపీడీఓ., ఆర్ అండ్ బి ఎస్ఈ. యాకోబు, ఆర్.డబ్ల్యు ఎస్., సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల భరతం పడదాం

**నేలకొండపల్లి, మహా:** మాదక ద్రవ్యాల భరతం పట్టేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ సుంకరి రమేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మంగళవారం మాదక ద్రవ్యాల నిరోద అవగాహన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... మాదక ద్రవ్యాల వలన యువత జీవితాలు నాశనం అవుతున్నాయని అన్నారు. సమాజంలో డ్రగ్స్ ప్రభావం అధికమైందని అన్నారు. డ్రగ్స్ నివారణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే నిషాముక్త భారత్ అభియాన్ చేపట్టినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన ఆరోగ్యం పాడై ఆర్థికంగా, విద్యాపరంగా నష్టపోతున్నారని .అన్నారు. సమాజంలో హీన స్థితికి చేరుకుంటున్నారని అన్నారు. క్యాన్సర్ కంటే ప్రమాదకరమని పేర్కొన్నారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన తో ముందుకు సాగాలని సూచించారు. ఎక్కడైనా డగ్స్ కు సంబంధించిన సమాచారం ఉంటే శాఖ 18001252523 టోల్ ఫ్రీ కు తెలియజేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. అనంతరం విద్యార్ధులతో ప్రతిజ్ఞ చేయించారు.




# ఆత్మహత్యకు కారకుడ్కెన గ్రామీణ వైద్యుడి అరెస్టు

**కారేపల్లి, మహా:** యువతి ఆత్మహత్యకు కారకుడ్కెన గ్రామీణ వైద్యుడిని కారేపల్లి పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. రేలకాయలపల్లిలో ఇటీవల జర్పుల సందీప్తి పురుగుమందు త్రాగి ఆత్మహత్య చేసుకుంది. సందీప్తిఆత్మహత్యకు గ్రామీణ వైద్యుడు నామా నరేష్ కారణమని, ప్రేమ పేరుతో మోసం చేయటంతోని సందీప్తి పురుగుమందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడిరదని యువతి తల్లిదండ్రుల పిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు నామా నరేష్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా అతనికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై బ్కెరు గోపి తెలిపారు.

# సాధారణ ప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలి

**ఖమ్మం, మహా:** మెరుగైన సేవలతో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు సాధారణ ప్రసవాల పెంపు, ఆసుపత్రుల పనితీరుపై అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి వైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆసుపత్రుల పనితీరు మెరుగుతోనే ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలకు నమ్మకం కలుగుతుందని అన్నారు. తిరుమలాయపాలెం, నేలకొండపల్లి ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణీ మహిళలను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వసతులను వినియోగించుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని అన్నారు. ప్రతి ఆసుపత్రి పరిధిలో పి.హెచ్.సి. వైద్యాధికారులతో వెంటనే సమావేశం నిర్వహించాలని, ప్రతి ఏరియాలో ఆ నెల ఎన్ని ప్రసవాలు జరిగే అవకాశం ఉంటుందో వివరాలు మన దగ్గర అందుబాటులో ఉండాలని అన్నారు.



# స్వర్ణ, రజత పతకాలు సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థిని



**అశ్వాపురం.మహా:** భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎస్ కె అమ్రిన్ ఈనెల 14 నుండి 16 వరకు హైదరాబాదులోని జింఖానా గ్రౌండ్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలలో జావెలిన్ త్రో లో స్వర్ణ పతకం, షాట్ పుట్ లో రజత పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నెల్లూరు శేషు బాబు అధ్యాపకులు ఆమె ప్రతిభను అభినందిస్తూ కోచ్ గిరి ప్రసాద్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందిన అమ్రిన్ కాలేజీకి గౌరవం తీసుకొచ్చిందని అన్నారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు పాల్గొన్నారు.